# ఈ బ్రతుకులు తెల్లారవు

— నరాలశెట్టి హరిప్రియ

రేషన్ షాపు దగ్గర కొండవీటి చాంతాడంత 'క్యూ' ఉంది. ఒక్కొక్క మనిషి మధ్య అరగంట సమయం తీసుకుంటూ తాబేలు నడకతో క్యూ కదులుతోంది.... మరో రహస్య ద్వారం నుండి పదిమంది కేవలం పావుగంటలో చకచకా సరుకులు తీసుకుని బయటకు వస్తున్నారు. క్యూలో పడిగాపులు పడుతోంది నిరుపేదలైతే.... రహస్య మార్గం నుండి పరుగులు పెడుతూ పారిపోయేలా చేస్తోంది మధ్య తరగతి జనాభా... ప్లస్ అమ్మకం దార్లకి అవసరానికి కాస్తో కూస్తో ఆదుకునే ఆత్మ సంబంధీకులు....

ఈ రెండు రకాలకు మించిన పరపతి, పలుకుబడి పుష్కలంగా వున్న ధనరాజులు కోటా గోడేన్‌కు చేరకముందే.... మళ్ళీ కోటా వచ్చేదాకా తిన్నంత తిని... కోటారావడం ఆలస్యమైనా.....అసలు రాకపోయినా తమ దగ్గర 'లేదు' అనుకునే వీలు లేకుండా కావలసిన దానికంటే ఎక్కువగా బ్లాక్‌లో కొనేసి స్టోర్ రూమ్‌కి చేరేసుకుంటుంటారు. మిగిలిన కాస్తంత సరుకుని క్యూలోని నిరుపేదలకు కంటి తుడుపుగా తలా పిడికెడుగా సర్దుబాటు చేస్తున్నారు. ఆ కాస్త సరుకు సంచుల్లో పడేలోగ సవాలక్ష అడ్డంకులు ఎదురవుతాయి. అది దక్కించుకోవాలంటే ఆ బడుగు జీవులకు ఎంతో ఓర్పు, సహనం కావాలి. ఒక్క మాటలో చెప్పాలంటే రేషన్ షాపులో వెచ్చాలు తెచ్చుకోవడమనేది వారి సహనానికి ఓ అగ్ని పరీక్ష.

గోడౌన్‌లో సరుకులకి కాళ్లు వచ్చి రహస్య మార్గం నుండి మాయమయ్యేలోగా ప్రధాన ద్వారం వద్ద తగిలించిన 'సరుకు - ఉన్నది' అనే బోర్డు క్షణంలో తిరగబడి "సరుకు లేదు"గా మారి పోతుంది. తలుపుకు తాళం పడిపోతుంది.

ఇక అక్కడెవరూ మాట్లాడే వీలు లేదు. తిరిగి వెళ్తూ ఎవరేమి తిట్టుకున్నా కోటా దారులకు లెక్క ఉండదు. వాళ్ళకీ, ఆయా ఊరి రాజకీయానికీ ఉండే అవినాభావ సంబంధం అలాంటిది.....

సూర్యోదయానికి ముందే వచ్చి ఆ సూర్యుడు నడినెత్తి మీదకు వచ్చేదాకా ఒక పూటంతా క్యూలో నిలబడి అలసిపోయి నీరసంతో చతికిలబడింది లక్ష్మమ్మ. ఇంత కష్టపడినా ఆమె వంతు వచ్చేసరికి షాపువాడు 'సరుకు అయిపోయింది' అన్న బోర్డు తిప్పేసాడు.

ఆవేశం గుండె మండించినా నిటూర్పుతో వెను తిరగటం తప్పితే 'అదేమని?' నిలదీయలేని అసహాయురాలు లక్ష్మమ్మ.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అర్ధ శతాబ్దం దాటి పోయింది.

నిజమే! దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది..... అయితే అందరికీ రాలేదు.

'పురుషుల్లో పుణ్య పురుషులు వేరయా!' అని వేమనగారు ఏనాడో చెప్పారు. అదిగో ఆ పుణ్య పురుషులంతా ఇంకా స్వాతంత్ర్య హీనులుగానే జీవిస్తున్నారు. కాని పాప పురుషులు మాత్రం స్వాతంత్ర్యం తాలూకు ఫలితాలను అనుభవిస్తున్నారు.

వారే....

వ్యాపారస్థులు, రాజకీయ వేత్తలు, గూండాలు... రౌడీలు!

దేశ సంక్షేమానికి మేము పాటుపడుతున్నాం అంటూ చేతులు కలిపి స్వార్థపు ముసుగు వేసుకుని దేశాన్ని దోచుకు తింటున్నారు.

లక్ష్మమ్మలో ఆవేశం చెలరేగుతోంది.

అయినా పేదవాళ్ళు కోపం పెదవికి చేటు అని తెలుసు కనుక మౌనంగా ఇంటి దారి పట్టింది.

లక్ష్మమ్మ వయసు డెబ్బైకి చేరింది. ఇప్పుడామె మనుష్యుల్ని తిట్టడం మానేసింది.

ఆమెకు దేవుడే అడుగడుగున అన్యాయం చేస్తుంటే ఇక మనుష్యులు చేసే అన్యాయం ఏపాటిదనే వైరాగ్య ధోరణిలోకి వచ్చేసింది.

కాకపోతే....

ఉప్పు, కారం తినే మనిషి కాబట్టి ఆమెకూ ఒక్కోసారి ఆవేశం వస్తుంటుంది. అది బైటపడితే జరిగే మేలుకన్నా కీడే ఎక్కువ కాబట్టి మనసులోనే నిక్షిప్తమైపోతుంటుంది.

ఈమధ్య చిన్న పని చేసినా, కాస్తంత దూరం నడిచినా రొప్పు, ఆయాసం వస్తుండడంతో ప్రభుత్వ ఆస్పత్రికి పోయింది.

"పెద్ద వయసు కదా! అట్టే శ్రమపడక విశ్రాంతిగా వుంటూ బలమైన ఆహారం తీసుకుంటే చాలు...." అన్నాడు డాక్టరు.

ఈ విషయంలో దేవుడు ఆమె పట్ల కనికరం చూపినట్టున్నాడు. లేదంటే ఏ మాయదారి రోగమో వస్తే మందులకీ మాకులకీ ఆమె దగ్గర డబ్బేది!?

లక్ష్మమ్మకు భర్త బ్రతికున్నంత కాలం జీవితం సజావుగానే గడిచింది. ఆ తర్వాతే పోరాటం ప్రారంభమైంది. ఒక్కోసారి ఈ పనికిమాలిన పొట్టకు ఇంత కట్టం పడాలా? ఏ మందో మింగి ముక్కు మూసుకుంటే!? అని కూడా అన్పించేది. కాని కొడుకు ప్రతి బంధకమయి పోయాడు. దాంతో కొడుకు మీదే ప్రాణాలన్నీ నిలుపుకుని జీవించ సాగింది. వాడ్ని పెంచడం కోసం ఓ రాజకీయ నాయకుడి ఇంట్లో పనికి కుదిరింది. ఆసరికి రాముడు పురిటిలో పసికందే. సరిగ్గా అదే సమయంలో ఆమె యజమాని భార్య దుర్గాదేవి కూడా నరేంద్రబాబుని కన్నది. అయితే ఆమె దగ్గర పాలు లేకపోవడంతో రాముడి కన్నా ముందు నరేంద్రబాబు ఆకలి తీర్చాల్సి వచ్చింది. నిజానికి



## చక్రాల ఇల్లు

డేనియల్ లాబ్ అనే విద్యార్థి ఇంటికి చక్రాలున్నాయి. ఇంగ్లండ్‌లోని ఏండ్‌ఓవర్ అనే వూరికి చెందిన ఇతను రెండు ట్రైయిలర్స్‌ని (శరీరం వెనకగట్టుకుని లాక్కెళ్ళే తాత్కాలిక గదులు) ఆరునెలలు కష్టపడి ఇంటిలో కూర్చుకొన్నాడు. ఇందుకు **1400** పౌన్లు ఖర్చయ్యాయి. రెండు ట్రైయిలర్స్‌ని ఒకదానికొకటి 1000 రివెట్లని ఉపయోగించి కలిపాడు. ఈ ఇంట్లో గ్రౌండ్‌ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్ ఉన్నాయి. బాత్‌రూం, బెడ్‌రూం, కిచెన్, డ్రాయింగ్‌హాల్, బాల్కనీలు ఉన్నాయి. 24ఏళ్ళ ఈ యువకుడు బ్రహ్మాచారి.

**- డి. పద్మజ**



వాళ్ళు తల్చుకుంటే నోట్ల కట్టలు వెదజల్లి మార్కెట్లో నుండి బిడ్డకు కావాల్సినంత ఆహారాన్ని కొనుగోలు చెయ్యగలరు. కానీ లక్ష్మమ్మ లాంటి నిరుపేదలకు భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం..... ఎన్నో పోషకాహార విలువలు గల పదార్థాలను అందించినా దుర్గాదేవి లాంటి స్త్రీలకు పడని పాలు, ఏ సంపూర్ణ ఆహారాన్ని తీసుకోలేని ఆమెలాంటి నిరుపేదలకి పుష్కలంగా పాలధారలు కురవటం నిజంగా అదృష్టం కాక మరేమవుతుంది!?

దాంతో వారి లౌకికత్వపు అభ్యర్థనలకు లక్ష్మమ్మకు కరిగిపోక తప్పలేదు. ఫలితంగా ఒడిలోని బిడ్డను నేలమీదకు దించి..... చిన్నపని, పెద్దపని అని తేడా లేకుండా రాత్రింబవళ్లు కష్టపడటంతో పాటు అబ్బాయిగారి బరువు బాధ్యతలు కూడా తన నెత్తిన వేసుకుంది.

అబ్బాయిగారి కడుపు నిండాకే మిగిలితే తన బిడ్డకు పాలు ఇచ్చుకునేది. అవి మిగలని నాడు పంచదార నీళ్ళతో కడుపు నింపేది. తన బిడ్డని పెరట్లో చెట్టుకు కట్టిన చీర ఉయ్యాలలో పండేసి అబ్బాయిగారిని మాత్రం భుజం మీద వేసుకుని లాలిపాడి జోకొట్టి నిద్రబుచ్చేది....

ఏళ్ళు గడిచాయి.....

పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయ్యారు....

లక్ష్మమ్మకు తన కొడుకును చూసుకున్న గర్వం కంటే తన పాలు త్రాగి, తన భుజాల మీద నిద్రించి, తన చేతుల్లో పెరిగిన నరేంద్రబాబు గొప్ప వాడయ్యాడన్న గర్వమే ఎక్కువ కలిగేది.....

కొడుకు అంది వచ్చేసరికి ఆమెలో ఓపిక సన్నగిల్లింది.

ఎదుగూ, బొదుగూ లేని బ్రతుకూ.....

బీదరికపు ప్రేగు మెడలో వేసుకుని పుట్టిన వారికి కోరికలున్నా అవి తీరడం మృగ్యమే.....

గంతకు తగ్గ బొంత అన్నట్టు పేదింటి పిల్ల సీత కోడలయ్యింది.

మిగుల్చుకోవల్సిన మధుర క్షణాలన్నీ సీతకు మంచి వాడైన భర్త రాముడి సాంగత్యంలోనివే....

లక్ష్మమ్మకు కూతురైనా, కోడలైనా ఆ పిల్లే కాబట్టి అత్తా, భర్త అపురూపంగా, ప్రాణపదంగా చూసుకునేవారు.

బైటి పనులకు పోనివ్వకుండా అన్నీ అమర్చితే కేవలం వండటం, వార్చటం వరకే సీత పని.

సీత చాలా సౌమ్మురాలు. నలుగురిలోకి వెళ్ళడం, మాట్లాడటం ఆమెకి చేత కాదు. ఎవరైనా ఏమైనా అన్నా ఎదురు తిరిగి ఓ మాట అనలేదు. అదీగాక తను పడిన కాయకష్టం కోడలు పడటం లక్ష్మమ్మకు ఇష్టం లేదు. ఏదో ఉన్నదాంట్లోనే కలో,

*(మిగతా 21వ పేజీలో)*

తోడు సంస్థ పురోగాభివృద్ధికి పరోక్షంగా నిలిచాయి. తమిళ పత్రికలు దినమలర్, దినతంతి, దినమణి, విగడన్ వంటి పత్రికలు జనని కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య మాతృభాషపై ఉన్న గౌరవాన్ని చాటి చెప్పాయి. చెన్నయ్యతోపాటు మదరాసు తెలుగు అభ్యుదయ సమాజం కార్యదర్శి పేరిశిల్లు భాస్కరుడు ప్రతి కార్యక్రమంలోను చేయూత నిచ్చిన తీరు మర్చిపోలేనిది.

మదరాసు తెలుగు బాలబాలికలు మాతృ భాషను మరవకూడదన్న ఉద్దేశంతో వారికి మాతృ భాష మమకారాన్ని పెంపొందించేలా వ్యాసరచన, వకృత్వం, కంఠస్థీకరణ పోటీలను ప్రతి ఏడాది నిర్వహించి, విజేతలకు తెలుగు పుస్తకాలను బహు మతిగా అందించడం జరుగుతోంది. ఆకాశవాణిలో తెలుగు కార్యక్రమాల కాల వ్యవధిని పెంచే విషయమై వినతిపత్రాన్ని సమర్పించడం జరుగు తుంది. కంఠస్తీకరణము, వకృత్వము, వ్యాసరచన పోటీలలో మూడవ తరగతినుండి డిగ్రీస్థాయి వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులు 350 మంది పాల్గొనడం విశేషదాయకం. మాతృభాషకోసం పాటుపడే జనని, మదరాసు తెలుగు అభ్యుదయ సమాజంలాంటి సంస్థలకు నగరంలో నున్న తెలుగువారే ముందుకు వచ్చి, చేయూతనిచ్చి తెలుగుభాష ఔన్నత్యాన్ని



1996 ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన కవి సమ్మేళనంలో పాల్గొన్న డా. పి.బి. శ్రీనివాస్, డా. ఉమ, మణిగోపాల్, డా. నిర్మల పళనివేళన్

పెంపొందించేట్లయితే తెలుగువాడి ఆత్మాభిమా నానికి ఆత్మగౌరవానికి సంపూర్ణతను చేకూర్చినట్ల వుతుంది. నగరంలో వున్న తెలుగువారి సహాయ సహకారాలు సంపూర్ణంగా లభ్యమయినట్లయితే, 1967కి ముందున్న ఆ వెనుకటి వైభవాన్ని పున రుద్ధరించగల మన్న నమ్మకంతో ముందడుగు వేసే జనని ఆశయాలు సిద్ధించాలని ఆశిద్దాం.

**- బాలశర్మ**

---

*(19వ పేజీ తరువాయి)*

గంజో త్రాగి తృప్తిగా బ్రతుకు సాగిపోతే చాలనుకుంది.

సీతకు ఓ కొడుకు పుట్టాడు.

లక్ష్మమ్మ, రాముడు పగలంతా పడిన కష్టాన్ని నట్టింట పారాడుతున్న పసివాడిని చూసుకుని మర్చిపోయి మురిసిపోతున్నారు.

ఆ ఆనందం కూడా వారికెంతో కాలం నిలవలేదు.

ఓ రోజు ఓవర్‌లోడ్‌తో లారీ డ్రైవ్ చేస్తున్న రాముడికి యాక్సిడెంట్ అయ్యింది. ఫలితంగా రాముడు అవిటివాడయ్యాడు. రెండు రోజులకు ఓసారి చితుకుల పొయ్యి రాజుకోవటం కూడా అపురూపమయ్యింది. లక్ష్మమ్మకు వయసు పైబడి ఓపిక సన్నగిల్లడం. సీతను పనిలోకి పంపలేని అసహాయత మూలంగా ఆ ఇంటికి సీత కొడుకు పదేళ్ళవాడే దిక్కయ్యాడు. వాడికి ఊహతో పాటు ఆకలీ, ఆకలితో పాటు రుచులు తెలుస్తున్నాయి. సముదాయింపులూ, బుజ్జగింపులూ, జోల పాటలూ, నిద్ర పుచ్చటాలు ఈ స్టేజిలన్నీ దాటిపోయాడు.

ఆకలి తీర్చుకునేందుకు అతనికి తెలిసిన ఒకే ఒక మార్గం దొంగతనం. ఫలితంగా చిల్లర మల్లర దొంగతనాలకు అలవాటు పడ్డాడు. విషయం తెలిసి లక్ష్మమ్మ నెత్తినోరు కొట్టుకున్నా, నయానో, భయానో చెప్పినా ఫలితం లేకపోయింది. దాంతో అతగాడ్ని నరేంద్ర అండన చేర్చి ఏదైనా చిన్న పని అప్పగించి తన కుటుంబాన్ని ఆదుకోమని కోరింది.

"దానికేం భాగ్యం? అలాగే...." అని అభయమిచ్చాడు. చిన్నతనంలో తనకు పాలిచ్చి పెంచిన దేవత రుణం నేటికి తీర్చుకునే అవకాశం వచ్చిందన్నాడు. నెలా నెలా వెయ్యి రూపాయిలు ఇస్తానన్నాడు.

లక్ష్మమ్మ ఆనందంతో మూగ పోయింది. పరి పరి విధలా నరేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెల్పుకుంది.

నరేంద్ర ప్రస్తుతం రాజకీయ వేత్త. పార్టీలు ఫిరాయిస్తూ, అధికార పార్టీ మీద ధ్వజమెత్తుతూ, దుమ్మెత్తి పోస్తూ ఉద్యమాలు లేవదీస్తున్నాడు. నరేంద్రకు కుడి భుజమయ్యాడు రంగడు. పది హేనేళ్ళు నిండేసరికి అన్ని దుష్కార్యాలలో ఆరితేరాడు. ఎవరైనా అదేమని ప్రశ్నిస్తే ఇదంతా రాజకీయాలలో భాగమనేవాడు. నరేంద్ర నిర్వహించే రాస్తారోకోలు, జైల్ భరో, నిరసన దీక్షలు, సమ్మెలు అన్నింటా రంగడే ముందుండేవాడు. నరేంద్ర ప్రోత్సాహంతో గ్యాంగులీడరు అయ్యాడు.

ప్రభుత్వం కళ్ళు తెరిచి వీరి అరాచకాలు అడ్డుకునే ప్రయత్నంలో కాల్పులు జరిపింది.

ఆ కాల్పుల్లో రంగడు హతమయ్యాడు.

శవం పదిలంగా లక్ష్మమ్మ పాక ముందుకు చేర్చపడింది.

నిలువు గుడ్లేసుకుని చూడడం మినహా లక్ష్మమ్మ, సీత రాముడు ఏం చేయలేకపోయారు.

నరేంద్రబాబు మాత్రం అట్టహాసంగా వీడియో, ఫోటో గ్రాఫర్లను, మందీ మార్బలాన్ని వెంటేసుకుని వచ్చాడు. పూలదండలు వేసారు. రంగడి ఆత్మ శాంతికి మౌనం పాటించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. మొత్తం సంఘటనలకు రాజకీయ రంగు పులిమి నరేంద్ర మరింత లబ్ధి పడ్డాడు....

మరి లక్ష్మమ్మ సంసారం మాటేమిటి?

వారి ఆలనా పాలనా ఎవరు చూస్తారు?

వారికిప్పుడు దిక్కెవరు?

ఇవన్నీ నరేంద్రబాబుకు అనవసరం. కారణం అతనో రాజకీయ వేత్త కనుక.

నరేంద్రబాబుని కన్నతల్లి కొడుకు గురించి ఏమనుకుంటోందోగాని లక్ష్మమ్మ మాత్రం ఇలాంటి దుష్టుడికి పాలిచ్చి పెంచానా అని గుండెలు బాదుకుంటోంది. ఈ బ్రతుకులు తెల్లారవు అని గొణుక్కుంటోంది.